





# అంబరంలో సంక్రాంతి..



నగరంలో సంక్రాంతి సంబురాలు మిన్నంటుతున్నాయి. ప్రతి బస్తీ, వీధి సంక్రాంతి సందడిని సంతరించుకుంది. వీధులన్నీ రంగవల్లులతో ఇంద్రధనుస్సును తలపిస్తున్నాయి. సికింద్రాబాద్ జింఖానా మైదానంతో పాటు ప్రతి భవంతిపై పతంగుల కోలాహలం కనిపించింది. పతంగుల ఫెస్టివల్‌కు ప్రతి ఏడాది మాదిరిగానే ఈ యేడు విదేశీయులు వచ్చి వారి గాలి ఎగురవేశారు. ప్రధానంగా ప్రతి నగరవాసి పిల్లా పాపలతో సంక్రాంతి వేడుకను ప్రత్యేకంగా ఆస్వాదించేందుకు లష్కర్‌లోని గాలి పటాలను ఎగురవేసే మైదానానికి వచ్చి రకరకాల పతంగులను తనివి తీరా చూసి ఆనందించారు. దానితో పాటు పక్కనే కొనసాగుతున్న స్వీట్స్ ఫెస్టివల్ లో భాగమైన పిండి వంటలు, తిను బండారాలను స్వీకరించారు. పలు రకాల చిరుతిళ్లు, మిఠాయిలతో ఫుడ్ ఫెస్టివల్ ఆద్యంతం ఆకట్టుకుంది.














బోయిన్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో పతంగిని ఎగురవేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, చిత్రంలో స్థానిక నాయకులు, తదితరులు

# కేసీఆర్ హయాంలోనే విజన్‌తో పాలన

## ఫార్మాసిటీలో ప్లాట్లను అమ్ముకోవద్దు

## చిన్న పిల్లలతో గడిపిన మాజీ మంత్రి సబితారెడ్డి

కందుకూరు, జనవరి 13: తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో విజన్‌తో పాలనను అందిచినట్లు మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. పల్లెల్లో ఐదెకరాలలో పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసి ఆహ్లాదకర వాతావరణాన్ని ప్రజలకు అందించడానికి కృషి చేసినట్లు పేర్కొన్నారు. కందుకూరు మండల పరిధిలోని మీర్‌ఖాన్‌పేట్ గ్రామంలో అమెజాన్ కంపెనీ ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, పార్కు వాకింగ్ ట్రాక్, హెల్త్ సెంటర్, డ్వాక్రా, అంగన్ వాడీ, ఓఆర్ఆర్ ప్లాట్లను సోమవారం సాయంత్రం ప్రారంభించారు. అంగన్ వాడీ పిల్లలతో సరదాగా కాసేపు గడిపిన అనంతరం, ఏర్పాటు చేసిన సమావేశంలో సాజీ పీకే, ఆదిత్య చౌదరీలతో కలిసి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న భవనాలతో పాటు ఇతర అభివృద్ధి పనులు ప్రజలకు ఎంతో ఉపమోగపడుతున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. అమెజాన్ మండల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులను చేపట్టినట్లు పలు అభివృద్ధి పనులను గుర్తు చేశారు.

### ఫార్మాసిటీ పాట్లను అమ్ముకోవద్దు

ఫార్మా సిటీ ఏర్పాటు కోసం భూములు కేటాయించిన రైతులకు బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఎకరాకు (గుంట) 121 గజాలను కేటాయించిందని, ఎచ్ఎండీఏ లే అవుట్ కూడా చేసి కేటాయించినట్లు ఆమె తెలిపారు. ఆ ప్లాట్లపై కొందరు దళారులతో పాటు రియల్ ఎస్టేట్ వ్యాపారుల కన్ను పడిందని, రైతులను మోసం చేసి కారు చౌకగా కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు ఎవరు కూడా వారి భ్రమలో పడి పొరపాటుగా అమ్ముకొవద్దని కోరారు. ఈ ప్రాంతానికి ఉజ్వల భవిష్యత్ ఉందని, బంగారం, కన్నా భూములకు ఎక్కువ ధర పలుకుందని తెలిపారు.




మీర్‌ఖాన్‌పేట్‌లో ఓపెన్ జిమ్‌ను ప్రారంభిస్తున్న సబితా ఇంద్రారెడ్డి

### పతంగులు ఎగురవేసిన ఎమ్మెల్యే..

మీర్‌ఖాన్ పేట్ గ్రామంలో గాలి పటాలు, పతంగులను సబితా ఇంద్రారెడ్డి ఎగురవేశారు. ఈ సందర్భంగా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అమెజాన్ సెంటర్ ఏర్పాటు చేసిన అభివృద్ధి పనులను ప్రారంభించడానికి వచ్చిన ఆమె పంతంగులు ఎగుర వేస్తున్న చిన్న పిల్లల వద్దకు వెళ్లి, కాసేపు పతంగులను ఎగుర వేసి వారితో మాట్లాడారు. ఈ నేపథ్యంలో చిన్నారులకు పట్టలేని సంతోషం కలిగింది.

### ప్రత్యేక అధికారి, కార్యదర్శులపై ఫిర్యాదు చేస్తా..

గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారితో పాటు పంచాయతీ కార్యదర్శిలపై జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేస్తానని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం చేస్తుంటే వారికి తమషాగా ఉందా? అంటూ ఆగ్రహం వక్తం చేశారు. గ్రామంలో ఉండకుండా ఎక్కడికి వెళ్లారు? అని ప్రశ్నించారు. జిల్లా కలెక్టరు నారాయణరెడ్డికి తాను, ఎంపీడీఓ ఫిర్యాదు చేయాలని స్థానిక నాయకులకు తెలిపారు. బాధ్యతలను చులకనగా చూడటం, తాను వస్తుంటే విధులకు ఎందుకు డుమ్మాకొట్టారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బ్రహ్మణపల్లి జ్యోతి శేఖర్ గుప్తా, మాజీ ఎంపీటీ కాకి రాములు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురుసాని సురేందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్ రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, మహిళా అధ్యక్షురాలు తాండ్ర ఇందిరమ్మ దేవేందర్, సీనియర్ నాయకులు గంగాపురం లక్ష్మీనర్సింహా రెడ్డి, కాకి దశరథ ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుక మేఘనాథ్ రెడ్డి, డైరెక్టరు ఆనంద్, మాజీ సర్పంచ్ జంగయ్య, మాజీ డైరెక్టరు దేవీలాల్ నాయక్, నాయకులు సురుసాని కొండల్ రెడ్డి, బర్కం వెంకటేశ్, సురుసాని సుదర్శన్ రెడ్డి, శ్రీహరి ముదిరాజ్, టంకరి ఉమాకాంత్ రెడ్డి, నవీన్ అమెజాన్ సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు.



యాదాద్రిలో నర్సింహస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు.







మాదాపూర్, ఉప్పల్ శిల్పారామంలో సంక్రాంతి వేడుక సోమవారం వైభవంగా జరిగింది. పలు రకాల జానపద కళారూపాలు, హరిదాసులు, ముస్తాబైన బాలికలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కనువిందుగా పండుగ అగుపించింది.

# ప్రగతి సాధనే ధ్యేయంగా జేఎన్టీయూ, ఐఐటీ సంస్థల ముందడుగు

## జేఎన్టీయూ వీసీ, రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వర్‌రావు

బాలానగర్, జనవరి 13: సాంకేతిక అభివృద్ధి, ఇన్నోవేటీవ్ పరిశోధనలో జేఎన్టీయూ, ఐఐటీ రెండు సంస్థలు ప్రగతిని సాధించడమే లక్ష్యంగా ముందుకు వెళ్లనున్నాయని జేఎన్టీయూ వైస్ చాన్సలర్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వర్ రావు పేర్కొన్నారు. భారతీయ సాంకేతిక సంస్థ–ఐఐటీ హైదరాబాద్‌ను ఆయన సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఐఐటీ డైరెక్టర్ బూదరాజు శ్రీనివాసమూర్తితో కలిసి చర్చలు జరిపారు. అనంతరం, ఆయన మాట్లాడుతూ జేఎన్టీయూ, ఐఐటీ సంస్థల మధ్య విద్యా, పరిశోధన సహకారాన్ని బలపరచడం, ఇన్నోవేషన్, పరిశోధన, ఆధునిక ప్రయోగశాలలను ఏర్పాటు చేయడం వంటి అంశాలలో దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత ప్రయోగశాలలను షేర్ చేసుకునే అవకాశాలను పరిశీలించడం, కోర్స్ పాఠ్యాంశాలలో కొత్త సాంకేతికతలను పెట్టడం లాంటి అంశాలపై చర్చలు జరిపినట్లు తెలిపారు. విద్యార్థుల ఉద్యోగావకాశాలు, యూనివర్శిటీ అభివృద్ధిని మెరుగుపరచడం లాంటి విషయాలలో చర్చలు జరిపినట్లు పేర్కొన్నారు.

### సుల్తాన్‌పూర్ క్యాంపస్ సందర్శన

సుల్తాన్‌పూర్ క్యాంపస్‌ను వీసీ వి.బాలకృష్ణారెడ్డి, జేఎన్టీయూ రిజిస్ట్రార్ కె.వెంకటేశ్వర్‌రావులు కలిసి సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.నర్సింహ, ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సునీతారెడ్డిలు వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా తరగతి గదులు, గ్రంథాలయం, వసతి గృహాలు, భోజనశాల, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. వసతి గృహాలలో శుభ్రత, పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని సూచించారు. అధ్యాపకులు గడియార స్తంభం, ఆడిటోరియం నిర్మాణం, ఫార్మసీ కళాశాల భూమి విస్తరణ కోసం ప్రతిపాదనలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు వాటిని పరిశీలించి అమలు చేయాలని సూచించారు.





సంక్రాంతి పండుగ అంటేనే ముగ్గులు, గొబ్బి ళ్లు. అందుకు భిన్నంగా అల్వాల్ సర్కిల్ లో జీహెచ్‌ఎంసీ కార్మికులు కూరగాయలతో ముగ్గులు వేసి పలువురిని ఆకట్టుకున్నారు.




# ప్లాస్టిక్ కోర్సులపై విద్యార్థులు పట్టు బిగించాలి

## ఎన్టీపీసీ సీజీఎం చందన్ కుమార్ సమంత

చర్లపల్లి, జనవరి 13: పెరుగుతున్న డిమాండ్లకు అనుగుణంగా విద్యార్థులు ప్లాస్టిక్ కోర్సులపై పట్టు బిగించాలని ఎన్టీపీసీ సీజీఎం చందన్ కుమార్ సమంత పేర్కొన్నారు. చర్లపల్లి పారిశ్రామికవాడలోని సీపెట్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ప్రొగ్రాంలో మిషన్ ఆపరేటర్‌గా శిక్షకాలం పూర్తి చేసిన విద్యార్థులకు ఆయన సీపెట్ అధికారులతో కలిసి సర్టిఫికెట్లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ సీపెట్‌లో కోర్సును అభ్యసిస్తున్న విద్యార్థులకు సీపెట్ అధికారులు ఉపాధి కల్పించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఎన్టీపీసీ సహకారంతో విద్యార్థులకు ప్రతి సంవత్సరం కోర్సులో శిక్షణ ఇప్పిస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో విజేయ్ కుమార్ సికిందర్, యుగేందర్, అంజనేయ శర్మ, శ్రీకర్, గోవింద్ పాల్గొన్నారు.